అందోల్‌లో రిటర్నింగ్ అధికారి పాండుకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్. చిత్రంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి తదితరులు

మరిపెడలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్. చిత్రంలో మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత తదితరులు

బుధవారం వరంగల్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. చిత్రంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ తదితరులు

రాజకీయం టాస్క్.. వ్యవసాయం వ్యసనం!

విలక్షణ నేత కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): తనకు సంబంధించినంత వరకు రాజకీయాలు అంటే ఒక టాస్క్ అని ముఖ్యమంత్రి కేసీఆర్ తరచూ చెప్తుంటారు. అదే ఆయనను దేశ రాజకీయాల్లోనే విలక్షణ నేతగా నిలబెడుతున్నది. నిరంతర అధ్యయనం, సునిశిత పరిశీలన ఆయనను గొప్ప రాజకీయవేత్తగానే కాదు; అద్భుతమైన వక్తగా తీర్చిదిద్దాయి. ఆయన ప్రసంగం ఎదుటివారిని సమ్మోహనపరుస్తుంది. ఉత్తేజపరుస్తుంది. ఆవేశం రగిలిస్తుంది. ఆలోచింపజేస్తుంది. కార్యోన్ముఖులను చేస్తుంది. ఎప్పుడు, ఎక్కడ, ఏ విషయాన్ని ఎంతసేపు మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో బాగా తెలిసిన నాయకుడు కేసీఆర్. నిజానికి ఆయన ప్రసంగించడం కోసం ప్రత్యేకంగా ఏమీ ప్రిపేర్ కారు. మనం మాట్లాడే ప్రతి మాటకూ, ప్రతి పదానికీ విలువ ఉం టుందని, జాగ్రత్తగా మాట్లాడాలని తరచూ చెప్తుంటారు. తాను సభల్లో ప్రసంగిస్తున్నప్పుడు కుర్రకారు ఈలలు వేస్తుంటే సముదాయించే కేసీఆర్.. నిజానికి ప్రజల నుంచి వచ్చే స్పందనే నాయకుడికి 'కిక్' ఇస్తుందని అం టుంటారు. అయితే అతిగా ఈలలు వేస్తే మా ట్లాడే వారి మూడ్ మారుతుందని, అందుకే ఈలలు వేయొద్దని సముదాయిస్తానని చెప్తుంటారు. తన పంచ్ డైలాగ్‌లతో సోషల్‌మీడియాలో మీమ్స్ చేసే వారి టాలెంట్‌ను చూ స్తుంటే ముచ్చటేస్తుందని, వారిని మెచ్చుకోవాలనిపిస్తుందని ఒక సందర్భంలో చెప్పడం విశేషం. సీఎం కేసీఆర్ రాజకీయాలతోపాటు బాగా ఇష్టపడే మరో అంశం వ్యవసాయం. వ్యవసాయ క్షేత్రంలో ప్రయోగాలు చేయడమంటే ప్రీతి. గతంలో కలర్ క్యాప్సికం, ఆలు, అల్లం.. ఇలా వివిధ పంటలతో ప్రయోగాలు చేశారు. వాణిజ్యపంటలపై దృష్టి పెడతారు. కారు డ్రైవింగ్ ఆయనకు ఇష్టమైన వ్యాపకం.

ఇవంటే ఇష్టం

రాజకీయాల్లో బిజీగా, సీరియస్‌గా ఉండే కేసీఆర్.. అప్పుడప్పుడు సతీమణి శోభమ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లు ఇస్తుంటారట. ఇటీవల ఒక సారి ఆన్‌లైన్‌లో చీరలు ఆర్డర్ చేసి మరీ ఆశ్చర్యపరిచారు. ఇక ఆయనకు జేమ్స్‌బాండ్ సిరీస్ సినిమాలన్నా, షోలే, ఆరాధన, సాగర సంగమం, స్వాతిముత్యం, అమితాబ్‌బచ్చన్, ఎన్టీఆర్, కృష్ణ పాత సినిమాలన్నా ఇష్టంగా చూస్తుంటారు. నాటుకోడి, టమాట పప్పు, రోటి పచ్చడి, పచ్చిపులుసు అంటే ఇష్టపడే కేసీఆర్.. మితాహారం తీసుకుంటారు. తెలుపు, మెరూన్ రంగులకు ఎక్కువగా ఇష్టపడతారు. తెలంగాణ రాష్ట్రం సాధించడమే తన జీవితంలో అత్యంత ఆనందకర క్షణాలని చెప్తుంటారు. ఇక కేసీఆర్‌కు ఇష్టమైన పుస్తకం: 'ఓల్గా నుంచి గంగా తీరం వరకు'. అబిడ్స్‌లోని మెట్రో ఫుట్‌వేర్, హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ దగ్గర ఉండే శ్రీ సాయి ఖాదీ వస్త్రాలయం కేసీఆర్‌కు షాపింగ్ కేంద్రాలు. 50 ఏండ్లుగా అక్కడే బట్టలు కొంటున్నానని, అక్కడ ఉండే టైలర్‌తో కుట్టించుకుంటున్నానని కేసీఆర్ చెప్పడం విశేషం. చిన్నప్పటి నుంచీ పట్టుదల, మొండితనం, అనుకున్నది సాధించేవరకు విశ్రమించని గుణం ఆయనను విజేతగా నిలబెట్టాయి. నిలబెడుతున్నాయి.

నేడు నామినేషన్ల జోరు

- ఇక మిగిలింది 48 గంటలే..
- నామినేషన్ల దాఖలు ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థుల దూకుడు
- ఇంకా 11 స్థానాల్లో బీజేపీ, 4 స్థానాల్లో అభ్యర్థులను తేల్చని కాంగ్రెస్ అధిష్ఠానం



హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన బీఆర్ఎస్ ర్యాలీలో పాల్గొన్న జనం

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం జోరందుకున్నది. 48 గంటలు మాత్రమే ఇక మిగిలి ఉన్నది. గురువారం మంచి రోజు కావడం, శుక్రవారం చివరి రోజు కావడం అభ్యర్థులు దాదాపు గురువారం నామినేషన్లు వేసేందుకు రెడీ అవుతున్నారు. నామినేషన్ల దాఖలు, ప్రచారం లోనూ 'కారు' టాప్ గేర్‌లో దూసుకుపోతున్నది. కాంగ్రెస్, బీజేపీ మాత్రం చాలా వెనుకబడ్డాయి. 11 స్థానాల్లో బీజేపీ, 4 స్థానాల్లో కాంగ్రెస్ ఇంకా అభ్యర్థులనే తేల్చకుండా ఆపసోపాలు పడుతున్నాయి. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ 119 స్థానాల్లో అభ్యర్థులను ఎప్పుడో ప్రకటించేశారు. అప్పటి నుంచే అభ్యర్థులు ప్రచారంలో మునిగిపోయారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేనాటికే ఒకటిరెండుసార్లు నియోజకవర్గం మొత్తం చుట్టివచ్చారు. ఏ వాడలో చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. షెడ్యూల్ విడుదలకాగానే దాదాపు అభ్యర్థులందరికీ సీఎం కేసీఆర్ స్వయంగా బీ ఫారాలు అందజేసి, ఆశీర్వదించారు. కొందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బీ ఫారాలు అందజేశారు. నామినేషన్ల ఘట్టం మొదలుకాగానే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో, కార్యకర్తల జయజయ ధ్వానాల మధ్య భారీ ర్యాలీగా వెళ్తూ నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం కనిపిస్తున్నది. గురువారం సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

కుమ్ములాటల్లో ప్రతిపక్షాలు

48 గంటల్లో నామినేషన్ల ఘట్టం ముగియనుండగా, ప్రతిపక్ష పార్టీలు ఇంకా టిక్కెట్ల కేటాయింపులు పూర్తి చేయలేదు. ఇప్పటికీ బీజేపీ 11 స్థానాలకు, కాంగ్రెస్ 4 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ, చార్మినార్ స్థానాలకు అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టింది. ఆయా చోట్ల అసలు పోటాచేస్తారా? లేదా? అని పార్టీ నేతల్లో, కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. చివరి నిమిషంలో అభ్యర్థులను ప్రకటిస్తే.. వారు ఎప్పుడు నామినేషన్లు సిద్ధం చేసుకుంటారు? ఎప్పుడు ప్రచారం మొదలు పెడతారు? అని నాయకులను నిలదీస్తున్నారు. కొన్ని చోట్ల 'టికెట్ మీకే' అంటూ ఇద్దరు, ముగ్గురికి ఆశమూపడంతో ఒకే పార్టీ నుంచి డబుల్ నామినేషన్లు దాఖలవుతున్నాయి. నర్సాపూర్‌లో బుధవారం ఆవుల రాజిరెడ్డి, గాలి అనిల్‌కుమార్ నామినేషన్ వేశారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం అని చెప్పుకొనే కాంగ్రెస్ ఇంకా ఇలాంటి చిల్లర పంచాయితీలను తీర్చడంలోనే తలమునకలై ఉన్నది. బీఆర్ఎస్ మాత్రం నామినేషన్ల సమర్పణ, ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది.

నేడు సీఎం కేసీఆర్ నామినేషన్

- ఫస్ట్ గజ్వేల్‌లో.. తర్వాత కామారెడ్డి
- కామారెడ్డిలో 'బ్రిగేడియర్' సభ

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నేడు గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు చేసి, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు కామారెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు.అనంతరం కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని, మాట్లాడుతారు. కామారెడ్డి బహిరంగసభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

తెలంగాణ బ్రిగేడియర్ కోసం కామారెడ్డి ఎదురుచూపు

ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ తమ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారనే విషయం తెలిసినప్పటి నుంచి కామారెడ్డి ప్రజలు ఉరకలెత్తే ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. 'సార్ వస్తే మా బతుకులు బాగుపడుతాయి. మా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది' అని ప్రజలు సంబురపడుతున్నారు. ఉద్యమ నిర్మాణంలో నాటి ఉద్యమరథ సారథి, సీఎం కేసీఆర్ కామారెడ్డి బ్రిగేడియర్‌గా వ్యవహరించారు. తెలంగాణవ్యాప్తంగా ఉద్యమవ్యాప్తికి దోహదపడేందుకు పార్టీ నిర్మాణం కీలకమని భావించి ప్రతి మండలానికి ఒక బ్రిగేడియర్‌ను నియమించారు. ఆ సమయంలో సీఎం కేసీఆర్ కామారెడ్డి మండలానికి బ్రిగేడియర్‌గా బాధ్యతలు స్వీకరించి, మండలంలోనే రెండు రోజులు బసచేశారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు ఆయనే దగ్గరుండి మరీ పార్టీ గ్రామ కమిటీలు, పార్టీ అనుబంధ కమిటీలు వేశారు. ఉద్యమ నిర్మాణంలో భాగంగా బహిరంగ సభల నిర్వహణ కోసం నిధులు సమకూర్చేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత మొదలు అన్నిస్థాయిల కార్యకర్తలు కూలిపని కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ చరిత్రలో కూలిపని ద్వారా నిధులు సమకూర్చుకోవాలనే విధానాన్ని ప్రవేశపెట్టిన రాజకీయ పార్టీగా బీఆర్ఎస్, అధినేతగా సీఎం కేసీఆర్ రికార్డు నెలకొల్పారు.

నామినేషన్‌కు అంబులెన్స్‌లో రానున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి

సిద్దిపేట, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఇటీవల కత్తిపోట్ల గురై హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి వైద్యుల సూచన మేరకు అంబులెన్స్‌లో గురువారం హైదరాబాద్ నుంచి నేరుగా దుబ్బాక రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని తన నామినేషన్ పత్రాలను అందజేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావుతోపాటు దుబ్బాక నియోజకవర్గం నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు తరలిరానున్నారు. ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత వారి కుటుంబసభ్యులు నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో బుధవారం నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అట్టహాసంగా బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్

- మంత్రి గంగుల, విప్ గువ్వల ఇతర ఎమ్మెల్యేల పత్రాల దాఖలు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: రాష్ట్రవ్యాప్తంగా పలువురు బీఆర్ఎస్ అభ్యర్థులు బుధవారం నామినేషన్లు దాఖ లు చేశారు. తొలుత నామినేషన్ పత్రాలకు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలతో ర్యాలీలు నిర్వహించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ దాఖలు చేశారు. చొప్పదండిలో ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ హాజరయ్యారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్నపునేని నరేందర్.. శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్‌తో కలిసి వచ్చి నామినేషన్ వేశారు. నర్సంపేట స్థానానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి 2 సెట్ల నామినేషన్లు సమర్పించారు. మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్..గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి డీఎస్ రెడ్యానాయక్.. మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, రాష్ట్ర ప్రధా న కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, రామసహాయం రంగారెడ్డితో కలిసి నామినేషన్ వేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేటలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కల్వకుర్తిలో ఎమ్మె ల్యే జైపాల్‌యాదవ్, నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారుల కు అందజేశారు. మర్రి జనార్దన్‌రెడ్డి మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డితో క లిసి వెళ్లి నామినేషన్ వేశారు. సంగారె డ్డి జిల్లా నారాయణఖేడ్ స్థానానికి సి ట్టింగ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి 2 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అందోల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ నామినేషన్ దాఖ లు చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. తొలుత పార్టీ కార్యాలయంలో తన తండ్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఆశీర్వాదం తీసుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నామినేషన్ దాఖలు చేశారు.

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం అమీర్‌నగర్‌లో గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

రైతు భూమిపై రేవంత్ నజర్

- 50 వేల ఎకరాలు సేకరిస్తాం
- అమరావతి తరహాలో ల్యాండ్‌పూలింగ్.. కొత్తసిటీ
- అధికారమిస్తే రైతుల భూములు లాక్కుంటాం
- విదేశీ కంపెనీలకు పైసలకు ఇచ్చేస్తాం
- ఆ డబ్బుతోనే 6 గ్యారెంటీలు అమలు చేస్తాం
- కుట్రను స్వయంగా బయటపెట్టిన పీసీసీ చీఫ్ రేవంత్

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): అనుకొన్నదే నిజమైంది. కాంగ్రెస్ కుట్ర బట్టబయలైంది. తమకు అధికారమిస్తే కల్పతరువు లాంటి హైదరాబాద్ నగరాన్ని ఏం చేయబోతున్నారో.. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందే బయటపెట్టేశాడు. అట్టర్ ఫ్లాప్ అయిన అమరావతి మాడల్‌ను హైదరాబాద్‌లో అమలు చేస్తానని ప్రకటించారు. 6 గ్యారెంటీలంటూ ఊదరగొడుతున్న హామీల అమలుకు డబ్బు లేదని స్వయంగా తేల్చేశాడు. ఆ హామీలు అమలుచేయటానికి హైదరాబాద్ చుట్టుపక్కల, రాచకొండ ప్రాంతంలో 50 వేల ఎకరాల భూమిని రైతుల నుంచి లాక్కొని అంతర్జాతీయ కంపెనీలకు అమ్మేసి డబ్బు సంపాదిస్తామని స్పష్టంగా చెప్పేశాడు. కర్ణాటకలో డబ్బాలో ఓట్లేయించుకొన్న తర్వాత ప్రజలకు దోఖా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో ఎన్నికలకు ముందే బయటపడిపోయింది. అంతే కాదు.. 50 వేల తాను నిర్మిస్తానంటున్న నగరానికి హైదరాబాద్‌లోని గల్లీగల్లీలో చిన్నాచితకా వ్యాపారాలు చేసుకొంటున్నవారందరినీ మూటగట్టి పట్టుకుపోతాడట. అక్కడ 24 గంటలూ వ్యాపారాలు చేయిస్తాడట.

అమరావతే ఆదర్శమట

కాంగ్రెస్ అధ్యక్షుడి పదవిలో ఉన్నా.. తన గురువు ఆలోచనా విధానాల్లోంచి, కనుసన్నల్లోంచి ఇంకా బయటకు రాలేదని రేవంత్‌రెడ్డి నిరూపించుకొన్నారు. ఇప్పటికే టీడీపీకి కాంగ్రెస్‌ను తాకట్టు పెట్టిన ఆయన, మరో అడుగు ముందుకేశాడు. ఇండియా టుడే నిర్వహించిన డిబేట్‌లో బుధవారం మాట్లాడిన రేవంత్.. తనలోని అసలు మనిషిని బయటపెట్టుకొన్నారు. ఏపీలో గత టీడీపీ పాలనా విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని ప్రకటించారు. ఆయన గురువు అరచేతిలో స్వర్గం చూపించి ఆవిష్కరించిన అమరావతిలా హైదరాబాద్ పక్కన భారీ నగరం నిర్మిస్తానని తెలిపారు. తమకు అమరావతే ఆదర్శమని తేల్చిచెప్పారు. 'తెలంగాణ ఎన్నికల్లో మీరు ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇచ్చారు. కర్ణాటకలో కూడా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారెంటీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుకు డబ్బు లేదని చేతులెత్తేసింది. మరి ఇక్కడ ఎలా అమలుచేస్తారు?' అని చర్చలో వ్యాఖ్యాత రేవంత్‌ను ప్రశ్నించారు. 'మా 6 గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం వద్ద డబ్బులు ఉండాల్సిన అవసరం లేదు. మూసీ పరీవాహక ప్రాంతంలో భారీగా భూములు సేకరిస్తాం. విదేశాల నుంచి కంపెనీలను తీసుకొస్తాం. ఈ భూములను ఆ కంపెనీలకు ఇచ్చి డబ్బు తీసుకొంటాం. ఆ డబ్బుతో గ్యారెంటీలు అమలుచేస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి నిర్మాణానికి ల్యాండ్‌పూలింగ్ చేశారు. ఇక్కడా అలాగే చేస్తాం. రాచకొండ ప్రాంతంలో 50 వేల ఎకరాల భూమి సేకరించటం కూడా చాలా తేలిక. ఆ భూముల్లో భారీ నగరాన్ని నిర్మిస్తాం. హైదరాబాద్‌లోని వీధి వ్యాపారులందరినీ అక్కడికి తరలిస్తాం. అక్కడ 24 గంటలూ వ్యాపారాలు చేసుకొనేందుకు వీలు కల్పిస్తాం' అని రేవంత్ చెప్పుకొచ్చారు.

అట్టర్‌ఫ్లాప్ అయిన అమరావతి ఆదర్శమా?

ఏపీలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం భూసేకరణ మొదలుపెట్టింది. అమరావతి నగర నిర్మాణానికి చేపట్టిన ల్యాండ్‌పూలింగ్‌పై మొదటి నుంచీ లెక్కకు మిక్కిలి ఆరోపణలు, వివాదాలు ఏర్పడ్డాయి. అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కేంద్ర కమిటీ సూచనలను తుంగలో తొక్కి రేవంత్ గురువు చేపట్టిన లాండ్‌పూలింగ్‌లో చిన్న రైతులు చితికిపోయారు. భూసేకరణకు ముందే ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందన్న ఆరోపణలు గుప్పుమన్నాయి. దీంతో ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ నగర నిర్మాణాన్నే పక్కనబెట్టేసింది. అప్పటికే ఆ భూముల్లో అనేక చోట్ల నిర్మాణాలు మొదలుపెట్టారు. దీంతో అవి అటు వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి. ఇటు రాజధాని అటకెక్కింది. దీంతో రైతులు మూడేండ్లుగా తమకు న్యాయం చేయాలని పోరాడుతూనే ఉన్నారు. నిజానికి అమరావతి ప్రాంతంలోని భూములన్నీ వ్యవసాయ భూములే. అక్కడ ఏటా మూడు పంటలు పండుతాయి. ఆ భూములకు ఎకరా ధర ఎంత ఎక్కువైనా లక్షల్లోనే ఉన్నది. మరి హైదరాబాద్ పరిస్థితి? ఇక్కడ ఎకరం రూ.100 కోట్లు పలికి ఇటీవలే రికార్డు నెలకొల్పింది. ఇలాంటి చోట 50 వేల ఎకరాల భూమిని సేకరించటం సాధ్యమేనా? ఒకవేళ సేకరించినా రైతులకు ఎకరానికి ఎంత ఇస్తారు? రేవంత్‌రెడ్డి విధానంలో చెప్పాలంటే ఏ రూ.5 లక్షలో.. రూ.6 లక్షలో ఇచ్చి భూములు లాక్కొంటారు. అంటే ఓట్లు డబ్బాలో పడకముందే రైతులను ముంచుతామని రేవంత్‌రెడ్డి చెప్పేశారు. ఆయన చెప్పిన రాచకొండ ప్రాంతంలో కూడా ఎకరం భూమి కోట్లలోనే ఉన్నది. అమరావతి భూసేకరణపై ఇప్పటికీ కోర్టుల్లో విచారణ జరుగుతున్నది. అట్టర్ ఫ్లాప్ అయిన ఓ ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకొని తెలంగాణపై రుద్దుతానని రేవంత్‌రెడ్డి అంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మరో నగరం ఎందుకు?

నిజానికి హైదరాబాద్ నగరం ఏనాడో ఔటర్ రింగ్‌రోడ్డును తాకింది. అతి త్వరలో రీజినల్ రింగ్‌రోడ్డు వరకూ వెళ్తుంది. ఎలాంటి పరిస్థితుల్లోనూ నగరం విస్తరణ, అభివృద్ధి ఆగే అవకాశమే లేదు. మరి రేవంత్‌రెడ్డి కడతానంటున్న కొత్త నగరం ఎందుకోసమో ఆయనకే తెలియాలని మేధావులు అంటున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఇప్పటికే మూడు నగరాలు (కమిషనరేట్లు) న్నాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ప్రాంతాలుగా నగరం విస్తరిస్తున్నది. నగరం చుట్టూ రియల్ ఎస్టేట్, కంపెనీల విస్తరణ శరవేగంగా సాగుతున్నది. ఇప్పుడు కొత్తగా 50 వేల ఎకరాల్లో ప్రత్యేక నగరం నిర్మించటం ఎందుకని సామాన్యులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. నగరం పేరుతో భూ దందా చేయటానికి రేవంత్ పథకం వేశారా? అని అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

వీధి వ్యాపారులను తరలిస్తారట

హైదరాబాద్‌లో ఏ కాలనీల్లో చూసినా, ప్రధాన రోడ్లపై చూసినా చిరు వ్యాపారులు కనిపిస్తారు. వారి వ్యాపారం ఏ రోజుకు ఆ రోజే అన్నట్టుగా ఉంటుంది. ఎంత భారీగా వ్యాపారం చేసినా రోజూ రూ.1000-2000 కంటే ఆదాయం మించదు. తెలంగాణను అభివృద్ధి చేయటానికి కాంగ్రెస్ వద్ద ఉన్న ప్లానేంటని రేవంత్‌ను అడిగితే, ఇదిగో.. ఈ వీధి వ్యాపారులతో ఎక్కడో నగరానికి దూరంగా బిజినెస్ చేయిస్తానని చెప్పాడు. నిజానికి ఈ వీధి వ్యాపారులు తాము నివసించే ప్రాంతం నుంచి రెండు మూడు చదరపు కిలోమీటర్ల పరిధిలోనే వ్యాపారాలు చేస్తుంటారు. ఇప్పుడు రేవంత్‌కు ఓట్లేస్తే.. వారందరినీ తీసుకెళ్లి రాచకొండలో తాను నిర్మించే అమరావతి నగరంలో 24 గంటలూ వ్యాపారం చేయిస్తాడట. ఆయన నగరం కట్టేదెప్పుడు? అక్కడ ప్రజలు చేరేదెప్పుడు? ఈ వీధి వ్యాపారులంతా బిజినెస్ చేసేదెప్పుడు? అని హైదరాబాదీలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో ఏ ప్లానూ లేకపోవటం వల్లనే రేవంత్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు.

కర్ణాటకలో దయనీయంగా రైతులు

- తెలంగాణలో రైతు సంక్షేమం
- జాగృతి వికాస్ సంఘ్ నేత

ఖైరతాబాద్, నవంబర్ 8: తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్తు అందిస్తున్నారని, కర్ణాటకలో 7 గంటలని చెప్పి కేవలం 3 గంటలే ఇస్తున్నారని కిసాన్ జాగృతి వికాస్ సంఘ్ (ఆర్) జాతీయ అధ్యక్షుడు పీ యుగేందర్ నాయుడు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమ సర్కారని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో అందించని సదుపాయాలను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని అన్నారు. కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి స్కూ ల్‌కు వెళ్లే పిల్లలకు బస్సులు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ప్రతి మహిళకు రూ.2 వేల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వెయ్యి మంది దరఖాస్తు చేసుకుంటే 100 మందికే ఇచ్చి మిగిలిన వారికి చేయి చూపిస్తున్నదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఉచిత పథకాలను తెలంగాణ ప్రజలు నమ్మితే ఇక్కడ కూడా అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక విధాలుగా పాటుపడుతున్నదని, అలాంటి ప్రభుత్వాలను కొనసాగించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని మూడో సారి గెలిపిస్తే వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాల్లో తెలంగాణ దశ తిరుగుతుందని అన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఓకే?

- బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన మోదీ సర్కారు
- వర్గీకరణకు సుముఖంగా ఉన్నట్టు సమాచారం
- వర్గీకరణ కోసం బీఆర్ఎస్ అలుపెరుగని పోరు
- స్వయంగా ప్రధానికి లేఖ ఇచ్చిన సీఎం కేసీఆర్
- తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం ఆమోదం
- ఎస్సీల రిజర్వేషన్ కూడా పెంచాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ఒత్తిడికి కేంద్రంలోని బీజేపీ సర్కారు మరోసారి తలొగ్గిందా? ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నిర్ణయించిందా? ఇందుకోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నదా? అంటే అవుననే అంటున్నాయి ఢిల్లీ వర్గాలు. ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగకుండా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో మోదీ సర్కారు దిగొచ్చినట్టు సమాచారం. త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టనున్నట్టు ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పోరాటంతో కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టంగా మార్చింది. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణపై దిగొచ్చినట్టు తెలిసింది. సుదీర్ఘ కాలంగా సా